# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి: 18 సంచిక: 348 | శుక్రవారం, 15 ఆగస్ట్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com



MHR TV
www.MHRtv.com




# జమ్మూకశ్మీర్‌లో ఘోరం

## చాషోటి ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్

## ఆకస్మిక వరదలు, పెద్ద ఎత్తున విధ్వంసం

## 33 మంది మృతి, 120 మందికి గాయాలు

## 220 మందికి పైగా గల్లంతు..

## బాధితులను కాపాడేందుకు రంగంలోకి రెస్క్యూ బృందాలు

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

జమ్మూ కాశ్మీర్‌లోని చాషోటి ప్రాంతంలో గురువారం క్లౌడ్ బరస్ట్ కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. భారీ వరదల కారణంగా పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం సంభవించినట్లు సమాచారం. సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాద స్థలం నుంచి యాత్రికులను ఖాళీ చేయిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. చాషోటి మచైల్ మాతా యాత్రకు ప్రారంభ స్థలం, కిష్త్వార్‌లోని హిమాలయ మాతా చండి మందిరానికి వెళ్లే మార్గంలో ఈ వరదలు సంభవించినట్లు తెలిసింది. ఈ ఆకస్మిక వరదల్లో 33 మందికి పైగా చనిపోయినట్లు ప్రాథమిక సమాచారం.

**సహాయక చర్యలను ముమ్మరం చేయాలి..**

చషోతి కిష్త్వార్‌లో కుంభవృష్టితో సంభవించిన ఆకస్మిక వరదల విషయంపై లెఫ్టినెంట్ ..మిగతా 2లో



## క్లౌడ్ బరస్ట్‌పై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



రంగంలోకి దిగిన సైన్యం, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు

క్షతగాత్రులను హెలికాప్టర్ల ద్వారా ఆసుపత్రులకు తరలింపు

బాధితులకు అన్ని విధాలా సాయం అందిస్తామని ప్రధాని హామీ

02

# ఆగస్టు 22 లోపు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం?

ఆ తర్వాత శుభదినాలు కావు.. మిస్సయితే దసరా వరకు ఆగాల్సిందే!

ఖమ్మం జిల్లా అశ్వారావుపేట సెగ్మెంట్‌లో ప్రారంభించనున్న సీఎం?

పలుచోట్ల చురుకుగా కొనసాగుతున్న నిర్మాణం



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. ఈ నెలాఖరు నాటికి ఇండ్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 22తో శ్రావణ మాసం పూర్తవుతుంది. 23 వ తేదీ నుంచి భాద్రపద మాసం స్టార్ట్ అవుతుంది. సహజంగా భాద్రపద మాసాన్ని శూన్యమాసంగా పరిగణిస్తారు. ఈ నెలలో శుభకార్యాలు చేయరు. దీంతో ..మిగతా 2లో

# కాంగ్రెస్ అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం

కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు తెలంగాణ దేశానికే ఆదర్శం

కేవలం కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయింది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం 0.44శాతం ఉండగా, జాతీయ సగటు +2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో 0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా +1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో డిఫ్లేషన్ (ద్రవ్యోల్బణం తగ్గుదల) మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక ..మిగతా 2లో



## నేడు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌కు కవిత

తండ్రి కేసీఆర్ ఆశీర్వాదం కోసం..

రేపు అమెరికాకు పయనం

02





## 20 రోజుల్లో రూ.200 కోట్లు మాయం!

బీసీసీఐ నుంచి హెచ్‌సీఏకు రూ.240 కోట్లు

ఆడిట్ నిర్వహిస్తేనే నిధుల దుర్వినియోగంపై సీఐడీకి క్లారిటీ

హెచ్ సీఏ సెక్రటరీ నుంచి కీలక సమాచారం రాబట్టిన సీఐడీ అధికారులు

02

# రాహుల్ సెగ్మెంట్లో 71వేల 977 దొంగ ఓట్లు

రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్ తో ఎన్నికకు సిద్ధమా

మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సవాల్



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ..మిగతా 2లో

# హీరోగా ఎయిర్ మార్షల్ అవధేష్ కుమార్

ఆపరేషన్ సిందూర్ హీరో ఏకే భారతికి సర్వోత్తమ్ యుద్ధ సేవా మెడల్

లక్ష్యాలను నిర్దేశించడంలో కీలక పాత్ర

రామాయణ పంక్తులతో పాక్‌ను హెచ్చరించి దేశవ్యాప్తంగా హీరోగా మారిన అధికారి

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురస్కారాల ప్రకటన

మొత్తం 127 శౌర్య పురస్కారాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం

02



# డిబేట్‌కు నేను సిద్ధం.. దమ్ముంటే మీరు రండి!

తెలంగాణలోనే యూరియా కొరత ఎందుకు

యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు

కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృత్రిమ కొరత

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు





**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ఏ రాష్ట్రంలో రాని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తుందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రశ్నించారు. గతం కన్నా ఎక్కువ తెలంగాణకు కేంద్రం ఇచ్చిందని, ఇంకా కొంత మొత్తమే ఇవ్వాల్సి ఉందన్నారు. యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు అని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులే ఫెర్టిలైజర్ ..మిగతా 2లో

# ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

సరిహద్దు ఆవల ఉగ్రవాద స్థావరాలను మన బలగాలు ధ్వంసం చేశాయి

పహల్గామ్ దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం

మేం కయ్యానికి కాలుదువ్వం, కానీ ప్రతీకారానికి వెనుకాడం

రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ సత్తాకు ఇది నిదర్శనం

పర్యావరణ పరిరక్షణపై ప్రతిఒక్కరూ దృష్టి పెట్టాలి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. "పహల్గామ్‌లో ..మిగతా 2లో

## ఆగస్టు 22 లోపు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం?

**మొదటిపేజీ తరువాయి**

శ్రావణమాసంలోనే పూర్తి చేయాలని సీఎం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఖమ్మం జిల్లా అశ్వారావు పేట సెగ్మెంట్ పరిధిలోని చంద్రుగొండ మండలంలో సుమారు యాభై గృహాల నిర్మాణం పూర్తయిందని, వాటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించింది. ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలను నిర్మించాలని సంకల్పంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేక యాప్ ను రూపొందించింది. ఎలాంటి అక్రమాలు జరగకుండా కమిటీలు వేసింది. నిర్మాణం ప్రారంభించిన ప్రదేశం వివరాలను యాప్ లో పొందు పర్చింది. వాటికి జియో ట్యాగింగ్ కూడా చేసింది. నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందేలా అనేక చర్యలు చేపట్టింది. ఇందుకోసం అవసరమైన ఇసుకను కూడా ప్రభుత్వం ఉచితంగా అందించింది. దీంతో నిర్మాణాలు చురుకుగా సాగుతున్నాయి. కొన్ని చోట్ల చివరదశకు చేరుకోగా మరికొన్ని చోట్ల పూర్తయ్యాయి. వాటిని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని సమాచారం.

## కాంగ్రెస్ అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం

**మొదటిపేజీ తరువాయి**

వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీఆర్ హితవు పలికారు.

## డిబేట్‌కు నేను సిద్ధం.. దమ్ముంటే మీరు రండి!

**మొదటిపేజీ తరువాయి**



షాపులకు వెళ్లకుండా డైవర్ట్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృత్రిమ కొరత సృష్టిస్తుందని ఎద్దేవా చేశారు. యూరియా కొరతపై తాను డిబేట్‌కు సిద్ధం అని, దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు చర్చకు రండని రాంచందర్ రావు సవాల్ విసిరారు. 'ఏ రాష్ట్రంలో రాని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తుంది. యూరియాను గతం కన్నా ఎక్కువగా తెలంగాణకు కేంద్రం ఇచ్చింది. ఇంకా కొంత మాత్రమే ఇవ్వాల్సి ఉంది. యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు. కాంగ్రెస్ నాయకులే ఫెర్టిలైజర్ షాపులకు వెళ్లకుండా డైవర్ట్ చేస్తున్నారు. కేంద్రం రైతులకి మేలు చేస్తుంది. కాంగ్రెస్ మాత్రం రైతులకు ద్రోహం చేస్తుంది. ఎరువులు ఎటు వెళ్తున్నాయో దమ్ముంటే దర్యాప్తు చేయండి, లేదంటే సీబీఐకి అనుమతి ఇవ్వండి. దర్యాప్తుకు ఇవ్వడానికి ఈ ప్రభుత్వంకు దమ్ము లేదు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలోకి వస్తే అక్కడ ఆ పార్టీ నాయకులే దళారులు. నాయకులే బ్లాక్ మార్కెట్ చేస్తారు. ఏ రాష్ట్రానికి ఎంత కోటా అనేది ముందే ఫిక్స్ అయి ఉంటుంది. బీఆర్ఎస్ ఆరోపణలు కరెక్ట్ కాదు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృత్రిమ కొరత సృష్టిస్తుంది. నేను డిబేట్‌కు సిద్ధంగా ఉన్నా, దమ్ముంటే రండి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సవాల్ విసిరారు.

## రాహుల్ సెగ్మెంట్లో 71 వేల 977 దొంగ ఓట్లు

**మొదటిపేజీ తరువాయి**



ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని, 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు. వయనాడ్, డైమండ్ హార్బర్ నియోజకవర్గాలపై కూడా అనుమానం ఉందన్నారు. డింపుల్, అఖిలేష్ యాదవ్ నియోజకవర్గాల్లో కూడా దొంగ ఓట్లు ఉన్నాయని చెప్పారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లుతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

# జమ్మూకశ్మీర్‌లో ఘోరం..

**మొదటిపేజీ తరువాయి**



గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. విషయం తెలిసిన వెంటనే తీవ్ర వేదనకు గురైనట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. వరదల్లో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాద స్థలంలో రక్షణ, సహాయ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని, బాధితులకు సాధ్యమైన అన్ని సహాయాలు అందించాలని పౌర, పోలీసు, సైన్యం, NDRF, SDRF అధికారులను ఆదేశించారు. ఘటనపై జమ్మూకాశ్మీర్ ఉధంపూర్ ఎంపీ, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందించారు. భారీ స్థాయిలో తుఫాను సంభవించడంతో పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం ఏర్పడే అవకాశం ఉందన్నారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. అధికారులు కూడా ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారన్నారు. ఇప్పటికే వారు ప్రమాద స్థలానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొన్నట్లు తెలిపారు. వైద్య చికిత్స కోసం హెలిరెస్క్యూ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అతి త్వరలో మరిన్ని వివరాలు తెలుస్తామన్నారు.

**జవాన్‌లు సహా 33 మంది మృతి**

జమ్మూ కశ్మీర్ కిష్త్వార్‌లోని చోసిటి గ్రామంలో గురువారం భారీ మేఘాల విస్ఫోటం(క్లౌడ్‌బరస్ట్) సంభవించిన విషయం తెలిసిందే. దీంతో సంభవించిన ఆకస్మిక వరదలు, పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించాయి. ఇప్పటి వరకు ఇద్దరు CISF జవాన్లు సహా కనీసం 33 మంది మరణించారు. 120 మందికి పైగా గాయపడ్డారు. బాధితులను కాపాడేందుకు కోసం రెస్క్యూ బృందాలు పరుగులు తీస్తున్నాయి. 220 మందికి పైగా ప్రజలు గల్లంతయినట్లు తెలుస్తోంది. హిమాలయలోని మాతా చండి పుణ్య క్షేత్రానికి వెళ్లే మచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ విపత్తు సంభవించింది. దీంతో తీర్థయాత్ర మార్గం మొత్తం గందరగోళంగా మారింది. కిష్త్వార్ ప్రాంతంలో పరిస్థితి గురించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించానని జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ ఘటన జరిగిన ప్రాంతం నుంచి సమాచారం నెమ్మదిగా వస్తోందని సహాయక చర్యల కోసం సాధ్యమైన అన్ని వనరులను సమీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై ప్రధాని మోదీ స్పందించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**ఏమిటీ క్లౌడ్‌బరస్ట్..?**

భారత వాతావరణశాఖ ప్రకారం.. సాధారణంగా అతి స్వల్ప సమయంలో భారీ వర్షాలకు దారితీయడాన్నే మేఘాల విస్ఫోటము లేదా క్లౌడ్‌బరస్ట్‌గా వ్యవహరిస్తారు. ముఖ్యంగా 20 నుంచి 30చ.కి.మీ పరిధిలో గంటకు 10సెం.మీ (100మి.మీ) వర్షపాతం నమోదవుతుంది. ఒక్కోసారి ఉరుములు, పిడుగులతో ఊహించని స్థాయిలో కురిసే ఈ భారీ వర్షాలు ఆకస్మిక వరదలకు దారితీస్తాయి. స్వల్ప పరిధిలో రెండు గంటల వ్యవధిలోనే 5 సెం.మీ, అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదైతే కూడా దాన్ని మినీ క్లౌడ్‌బరస్ట్‌గా వ్యవహరిస్తారు. అయితే, అన్ని క్లౌడ్‌బరస్ట్‌లు భారీ వర్షాలకు దారి తీస్తాయి.. కానీ, స్వల్ప సమయంలో సంభవించే భారీ వర్షాలన్నింటినీ క్లౌడ్ బరస్ట్‌గా పరిగణించలేం. కొన్ని వాతావరణ పరిస్థితులు ఉంటేనే వాటిని క్లౌడ్ బరస్ట్‌గా పరిగణిస్తారు.

## క్లౌడ్ బరస్ట్‌పై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- **రంగంలోకి దిగిన సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు**
- **క్షతగాత్రులను హెలికాప్టర్ల ద్వారా ఆసుపత్రులకు తరలింపు**
- **బాధితులకు అన్ని విధాలా సాయం అందిస్తామని ప్రధాని హామీ**



నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం : జమ్మూ కశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో గురువారం సంభవించిన క్లౌడ్ బరస్ట్ (కుంభవృష్టి), ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘోర విపత్తులో 38 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని ప్రధాని భరోసా ఇచ్చారు. "కిష్త్వార్ వరద బాధితులందరికీ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికోసం ప్రార్థిస్తున్నాను. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తాం" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కిష్త్వార్ జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఈ విపత్తు సంభవించడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ ఘటనలో సుమారు 100 మందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఆ ప్రాంతం అత్యంత దుర్గమంగా ఉండటంతో, క్షతగాత్రులను హెలికాప్టర్ల ద్వారా సమీపంలోని ఆసుపత్రులకు తరలిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే సైన్యం, జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్) బృందాలు స్థానిక యంత్రాంగంతో కలిసి రంగంలోకి దిగాయి. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వైద్య సహాయం అందించడం వంటి పనులను ముమ్మరంగా చేపట్టాయి. ప్రస్తుతం సహాయక కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి.

## హీరోగా నిలిచిన ఎయిర్ మార్షల్ అవధేష్ కుమార్

- **ఆపరేషన్ సిందూర్ హీరో ఏకే భారతికి సర్వోత్తమ్ యుద్ధ సేవా మెడల్**
- **ఆపరేషన్ సమయంలో లక్ష్యాలను నిర్దేశించడంలో కీలక పాత్ర**
- **రామాయణ పంక్తులతో పాక్‌ను హెచ్చరించి దేశవ్యాప్తంగా హీరోగా మారిన అధికారి**
- **79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పురస్కారాల ప్రకటన**
- **మొత్తం 127 శౌర్య పురస్కారాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం**

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**




'ఆపరేషన్ సిందూర్' సమయంలో తన వాక్చాతుర్యంతో, నిశిత మేధస్సుతో దేశవ్యాప్తంగా హీరోగా నిలిచిన ఎయిర్ మార్షల్ అవధేష్ కుమార్ భారతికి ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. దేశ రక్షణలో ఆయన చూపిన అసమాన ప్రతిభకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశంలోని అత్యున్నత యుద్ధ సేవా పురస్కారమైన 'సర్వోత్తమ్ యుద్ధ సేవా మెడల్'తో గౌరవించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల సిబ్బందికి అందించే శౌర్య, సేవా పురస్కారాల జాబితాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ఆమోదించారు. ఈ జాబితాలో ఎయిర్ మార్షల్ ఏకే భారతి పేరు ప్రత్యేకంగా నిలిచింది. బీహార్‌కు చెందిన భారతి, ప్రస్తుతం ఎయిర్ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో శత్రు లక్ష్యాలను గుర్తించి, వాటిని విజయవంతంగా అమలు చేయడంలో ఆయన వ్యూహాత్మక నైపుణ్యం కీలక పాత్ర పోషించింది. ఆపరేషన్ సమయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడిన తీరు దేశ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మే 13న జరిగిన ఓ సమావేశంలో ఆయన రామచరితమానస్‌లోని 'బినయ్ న మానత్ జలధి జడ్, గయే తీన్ దిన్ బీత్, బోలే రామ్ సకోప్ తబ్, భయ్ బిను హోయి న ప్రీతి' అనే పంక్తులను ఉటంకిస్తూ... 'తెలివైన వారికి సైగ చేస్తే చాలు' అని పరోక్షంగా పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక పంపారు. ఈ ఒక్క వ్యాఖ్యతో ఆయన దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. అంతేకాకుండా, పాకిస్థాన్‌లోని కైరానా హిల్స్‌పై వైమానిక దళం దాడి చేసిందా అని ఓ విలేకరి ప్రశ్నించగా.. 'అక్కడ అణు కేంద్రాలు ఉన్నాయని మీ ద్వారా తెలిసినందుకు ధన్యవాదాలు. ఆ విషయం మాకు తెలియదు. మేము కైరానా హిల్స్‌పై దాడి చేయలేదు' అని ఆయన వ్యంగ్యంగా బదులిచ్చిన తీరు ఆయన సమయస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి మొత్తం 127 శౌర్య పురస్కారాలు, 40 విశిష్ట సేవా పురస్కారాలకు ఆమోదం తెలిపారు. వీటిలో 4 కీర్తి చక్ర, 15 వీర్ చక్ర, 16 శౌర్య చక్ర, 58 సేనా పతకాలు, 26 వాయుసేనా పతకాలతో పాటు 7 సర్వోత్తమ్ యుద్ధ సేవా పతకాలు ఉన్నాయి.

## ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

**మొదటిపేజీ తరువాయి**

అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం" అని ఆమె అన్నారు. అయితే, ఈ దాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. "మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుంది" అని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. "మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం సంకోచించము అనే విషయాన్ని ప్రపంచం గుర్తించింది" అని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. "మన దేశీయ తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించాం" అని ఆమె తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో సైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయులకు ఆమె స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌కు కవిత

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

నేడు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌కు ఎమ్మెల్సీ కవిత వెళ్లనున్నారు. చిన్న కుమారుడికి కేసీఆర్ ఆశీర్వాదం కోసం ఫామ్ హౌజ్‌కి వెళ్తున్నారు. మధ్యాహ్నం ఫామ్ హౌజ్‌కు వెళ్తున్నట్లు సమాచారం. ఎల్లుండి అమెరికాకు బయలు దేరనున్నారు. 15 రోజుల పాటు అమెరికా పర్యటనలోనే ఉండనున్నారు. కవిత చిన్న కుమారుడిని అమెరికాలో యూనివర్సిటీలో జాయిన్ చేయనున్నారు. కొన్ని రోజులుగా కేటీఆర్, కవితకు మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్‌తో గ్యాప్‌పై మాట్లాడటానికి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇష్టపడలేదు. కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదనే మీడియా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆమె దాటవేశారు. బీఆర్ఎస్‌పైనే ఎందుకు ఫోకస్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఒక మాట, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోమాట మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఈ నెల ఆగస్టు పదిన బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చినా.. బీజేపీ హైకమాండ్ ఎందుకు చర్చించలేదని నిలదీశారు. దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తానని ప్రకటించారు ఎమ్మెల్సీ కవిత.

## 20 రోజుల్లో రూ.200 కోట్లు మాయం!

**హైదరాబాద్, ప్రజాస్వరం :**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) నిధుల దుర్వినియోగంపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తున్నారు. ఆడిట్ నిర్వహిస్తేనే నిధుల దుర్వినియోగంపై సీఐడీకి క్లారిటీ రానుంది. జగన్ మోహన్ రావు అధ్యక్షుడు అయిననాటి నుంచి బీసీసీఐ నుంచి హెచ్‌సీఏకు రూ. 240 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. ఇప్పుడు హెచ్‌సీఏ ఖాతాలో కేవలం రూ. 40 కోట్లు మాత్రమే ఉన్నట్లు సీఐడీ గుర్తించింది. 20 నెలల్లో రూ. 200 కోట్లు ఖర్చు చేసింది హెచ్‌సీఏ. దేని కోసం ఖర్చు చేశారో బయట పడాలంటే ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సీఐడీ భావిస్తోంది. 2014 నుంచి హెచ్‌సీఏ అక్రమాలపై ఇప్పటికే రెండు సార్లు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించారు. తాజాగా సీఐడీ సిఫార్సుతో మరోసారి హెచ్‌సీఏలో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించారు. హెచ్ సీఏ నిధుల గోల్‌మాల్ కేసులో నకిలీ బిల్స్‌తో బీసీసీఐ గ్రాంట్లు, హెచ్ సీఏ నిధులను నిందితులు కొల్లగొట్టినట్లు సీఐడీ అధికారుల దర్యాప్తులో తేలినట్లు ఇటీవల అధికారులు తెలిపారు. హెచ్ సీఏ సెక్రటరీ దేవరాజ్ రామ్ చందర్ నుంచి సీఐడీ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న దేవరాజ్‌ను గత నెల 25న పుణెలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.



# బసిరెడ్డిపల్లిలో భూ ప్రకంపనలు

**పరిగి, ఆగస్టు 14(ప్రజా స్వరం) :**
వికారాబాద్ జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురు వారం పరిగి మండలం బసిరెడ్డి పల్లి గ్రామంలో గురువారం తెల్లవారు జామున భూక్రంపణ వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ ప్రక్రంపణలో ఇండ్ల పగుళ్లు జరిగితే గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా పర్యాటక ప్రాంతాల్లో బోటింగ్, ట్రెక్కింగ్ లు నిలిపివేయడం జరిగిందని పర్యాటకులు ఎవరు రాకూడదని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న పరిగి వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు ఆర్డీవో వాసు చంద్ర, తహసిల్దార్ వెంకటేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోతకు గురైన రాచకొండ రోడ్డు

## ఎమ్మెల్యే ఆదేశాలతో తాత్కాలిక మరమ్మతులు

**పరిగి, ఆగస్టు 14 (ప్రజాస్వరం) :**
వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం తిమ్మాయపల్లి రాకొండ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డు కోతకు గురైంది . దీంతో ఈ మార్గం లో వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ అధికారులు _దోమ మండల తాసిల్దార్ ,ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , పంచాయత్ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు తో కలిసి మరమ్మత్తులు చేయవలసిందిగా



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కోరడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశానుసారం తిమ్మాయపల్లి రాకొండ గ్రామానికి వెళ్ళు రోడ్డు కోతకు గురైన సందర్భంగా తిమ్మాయపల్లి పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో తాత్కాలిక మరమ్మత్తులు చేయించడం జరిగింది.

# మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవద్దు



**తూప్రాన్, ఆగస్టు 14 (ప్రజాస్వరం) :**
విద్యార్థులు మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవద్దని తూప్రాన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రభావతి అన్నారు. ఈ సందర్భంగా గురువారం కాలేజీలో స్టూడెంట్స్ తో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఇండిపెండెన్స్ డే సందర్భంగా స్టూడెంట్ కు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్టూడెంట్స్ అందరూ చిన్నతనం నుంచే ఆటలను అలవాటు చేసుకోవాలన్నారు. చదువుతోపాటు ఆటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన స్టూడెంట్స్ ను కళాశాల సిబ్బంది అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నార్సింగి, (ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లా నార్సింగ్ మండలం జాతీయ రహదారి 44 వల్లూరు వద్ద గురువారం మధ్యాహ్నం రామయంపేట వైపు వెళ్తున్న కారు బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు, మృతి చెందిన వ్యకి వల్లూరు గ్రామానికి చెందిన ఆనందాస్ శేఖర్ 35సం గా గుర్తించారు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన తెలిపారు.

# అతి భారీ వర్షాలు

## అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
## తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



**తాండూరు, ఆగస్టు 14(ప్రజా స్వరం) :**
వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ వికారాబాద్ జిల్లా తాండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో నిరంతర వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అధికారులందరూ హెడ్ క్వార్టర్ మేంటైన్ చేయాలనీ, ఎలాంటి సెలవులు ఇవ్వడం జరుగదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున తాండూర్ డివిజన్ పర్దిలోని లో ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసర మైతే తప్ప బయటికి రాకూడదని , ప్రజలకు , పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తాండూర్ డివిజన్ లో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని సబ్ కలెక్టర్ సూచించారు. పశువులకు వ్యాదులు రాకుండా వెటర్నరి సిబంది అందుబాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. పెద్ద ఎత్తున వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని సబ్ కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని సబ్ కలెక్టర్ తెలిపారు .అంగన్వాడి , స్కూల్స్ , రెసిడెన్షియల్ లలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు. గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తాండూర్ డివిజన్ లో సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు , అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్లలో యాంటి స్నేక్ వినాన్ (ASV) మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ లో ఎ ఎన్ ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని సబ్ కలెక్టర్ తెలిపారు. వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ అధికారులు ,సిభ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువే ల దగ్గరకు ప్రజలు ఎవ్వరు కూడా వెల్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగు తుందన్నారు.72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందాలు రోప్ తో రెడి గా ఉంటారని తెలిపారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు తో సమన్వయము చేసుకుంటామన్నారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో సబ్ కలెక్టర్ కార్యాలయము లో కంట్రోల్ రూమ్ నెంబర్ 9110768664, కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు.

# గుమ్మడిదలలో హర్ ఘర్ తిరంగా యాత్ర

**గుమ్మడిదల ఆగస్టు 14 (ప్రజాస్వరం) :**
భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా"హర్ ఘర్ తిరంగా"ర్యాలీ కార్యక్రమాన్ని గుమ్మడిదల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికీ ముఖ్య అతిధిగా సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పలుగు గోవర్ధన్ రెడ్డి మండల సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి మీ అందరి సహకారం మరువలేనిది అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఉత్సాహం, దేశ భక్తితో సమయానికి హాజరు కావడం దేశభక్తికి నిదర్శనం అని అన్నారు ఈ కార్యక్రమం ఒక స్ఫూర్తిదాయకమైన వేడుకగా నిలిచింది అని అన్నారు. మన దేశ త్రివర్ణ పతాకం పట్ల గౌరవం మరియు ప్రేమను ప్రదర్శించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు గుమ్మడిదల బిజెపి మండల శాఖ తరపున తెలియజేస్తున్నాను. మన జాతీయ ఐక్యతను మరింత బలపరుచుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా మండల మహిళా అధ్యక్షురాలు సారా సృజనలక్ష్మి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్క స్వతంత్ర సమరయోధుల విగ్రహాల వద్దకు వెళ్లి నినాదాలు చేశారు!ఇంతటి వరుసలో కూడా దేశభక్తిని ప్రదర్శిస్తూ వందేమాతరం భారత్ మాతాకీ జై అంటూ వర్షంలో తడుచుకుంటూ చిన్నారులు దేశభక్తిని చాటినందుకు వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఇంతటి వర్షంలో కూడా ఈ కార్యక్రమం తీసుకొని విజయవంతం చేసినందుకు గుమ్మడిదల భారతీయ జనతా పార్టీ మండలశాఖ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. అంతే కాదు దేశ ప్రజలు ఆగస్టు 15 రోజు ప్రతి ఇంటిపైన వివరణ పథకాన్ని ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో విశ్రాంత వైమానిక దళ ఉద్యోగి శ్రీరాముల రత్నయ్య,మాజీ సైనిక ఉద్యోగులు, భగవాన్ మండల ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు సంజీవ, మండల పద అధికారుల కోఆర్డినేటర్ వీరారెడ్డి, ముత్యాల గౌడ్, సత్య నారాయణ,గంగాగౌడ్ మహిళా కార్యకర్తలు ,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు,అనిత, సబిత నాయక్,రీనా, చిన్నారులు, పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# దేశమా నీకు ఇదే వందనం

దేశమా నీకు ఇదే వందనం
స్వాతంత్ర మా నీకు ఘన స్వాగతం
ఈ దేశం నాది ఈ రాజ్యం నాది అని ప్రతి
పౌరుడుకి ఉండాలి
ప్రతి పౌరుడు సైనికుల పోరాడాలి!!!
మూడు రంగుల జెండా మురిసిపోవాలి
భారతీయులంతా కలసి రావాలి
స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో
మన దేశ ఖ్యాతి దిగంతాలు దాటాలే!!!
నాటి నేతల స్పూర్తిని పునికి పుచ్చుకోవాలి
అభివృద్ధి బాటలో అడుగులు వేయాలి
భారతావని గుండెల్లో వెలుగులు
నింపాలి
విజ్ఞాన గనిగా నింగిన అంటారు
నా భారతదేశం!!!

**రచన :**
**దేవులపల్లి రమేశ్,**
**నంగునూర్, సిద్దిపేట జిల్లా**
**చరవాణి : 9963701294**






# గీతా స్కూల్‌లో ముందస్తు ఇండిపెండెన్స్ డే ప్రదర్శన

**తూప్రాన్, ఆగస్టు 14,(ప్రజాస్వరం) :**
మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణం లోని గీతా స్కూల్ లో విద్యార్థులు చేసిన ఇండిపెండెన్స్ డే ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఇండిపెండెన్స్ డే సందర్భంగా ముందస్తుగా స్కూల్ ఆవరణ లో 300 మంది స్టూడెంట్స్ ఇండిపెండెన్స్ డే,జాతీయ జెండా ఆకారం తో పాటు కమలం పువ్వు ఆకారం లో కూర్చొని అందరిని అబ్బురపరిచారు.స్టూడెంట్స్ చేసిన ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు అభినందించారు.ఈ కార్యక్రమం లో చైర్ పర్సన్ ఉష , డైరెక్టర్లు రాఘవేంద్ర గౌడ్, నారాయణ గుప్త , ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ ,ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్, టీచర్లు, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు



**రామయంపేట, ( ప్రజా సర్వం ) :**
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు. గురువారం ఉదయం యూరియా లారీ వచ్చింది అన్న సమాచారంతో వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు యూరియా కోసం ఎగబడ్డారు. ఉదయం నుండే యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరారు. కాట్రియాల పరిసర ప్రాంతాల్లో రైతులు ఎక్కువగా మొక్కజొన్న, ఆరుతడి పంటలు పండిస్తున్న నేపథ్యంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతొ యూరియా డిమాండ్ పెరిగింది. డిమాండ్ కు తగ్గట్టుగా యూరియా సరఫరా కాకపోవడంతో వచ్చిన ఒక లారీ కోసం రైతులు ఎగబడ్డారు. ఒక్క రైతుకు ఒక బస్తా యూరియా ఇవ్వడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని కోరుతున్నారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి రాజు నారాయణ గ్రామానికి చేరుకుని యూరియా సరపరపై ఆరా తీశారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రతి రెండు రోజులకు ఒక లారీ యూరియా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.



# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

**శామీర్ పేట ఆగస్టు 14(ప్రజాస్వరం) :**

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లును పరిశీలించిన మేడ్చల్ మల్కాజ్ గిరి కలెక్టర్ మను చౌదరి. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించే ప్రాంతాన్ని, పరిసరాలలో చేపట్టిన స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియలతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ అఫైర్) డా. కె. కేశవరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన పిదప, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి పై సందేశం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్వాతంత్ర్య వేడుకలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు, అతిధులకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రోటోకాల్ నిర్వహణలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. వేడుకలు సజావుగా సాగే విధంగా మైక్ ఏర్పాటుతో పాటు విద్యుత్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు, గ్యాలరీలలో తగినన్ని కుర్చీలను సమకూర్చాలన్నారు, అలాగే స్టేజీని పూలతో సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల వారు ఏర్పాటు చేస్తున్న స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దంచికొట్టిన వాన





**వికారాబాద్, ఆగస్టు 14(ప్రజా స్వరం):**

జిల్లా లోని పరిగి నియోజకవర్గం దోమ మండలంలో గురువారం ఉదయం వరకు అత్యధికంగా 11.8 సెంటీ మీటర్ల వర్ష పాతం నమోదైంది. ఇక జిల్లా విషయానికి వస్తే జిల్లాలో సగటున 66 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని వికారాబాద్, పరిగి, దోమ, కుల్కచెర్ల, తాండూరు, పెద్దేముల్, యలాల, బషీరాబాద్ మండలాల్లో అత్యధిక వర్షం కురిసింది. భారీ వర్షాల వల్ల జిల్లా లోని కాగ్నా, కక్రవేణి, కోట్ పల్లి, కొకట్ తదితర వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. యాలాల్ మండలం కోకట్ మార్గం లో కాగ్న వాగుకు వరద వచ్చి బ్రిడ్జి పై నుండి వరద ప్రవహిస్తుండడంతో ఉదయం నుండి రాకపోకలు నిలిచాయి. బషీరాబాద్ మండలం జీవంగి కాగ్నా వాగు ఉప్పొంగడంతో వాగు ఒడ్డున ఉన్న శివాలయం శిఖరం వరకు నీటిలో మునిగింది. కాగా భారీ వర్షాలు కురవడంతో జిల్లాలో పలు గ్రామాల పరిధిలో ఖరీఫ్ పైర్లు నీట మునిగిపోయాయి. కంది, పత్తి, మొక్కజొన్న తదితర పంట పొలాలు నీట మునిగిపోయాయి. లోతట్టు ప్రాంతాల పంట పొలాలు నీటిలో మునగడంతో నష్టం వాటిల్లే అవకాశం ఉంది. దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

# 300 మీటర్ల భారీ జాతీయ పతకంతో భారీ ర్యాలీ

**మెదక్, ఆగస్టు14 (ప్రజా స్వరం) :**



స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గురువారం తిరంగ ర్యాలీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రం స్థానిక ప్రభుత్వ నూతనొన్నత పాఠశాల నుండి ప్రధాన రహదారి గుండా కొనసాగింది. 300 మీటర్ల భారీ జాతీయ పతకంతో విద్యార్థులు ర్యాలీ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం స్వతంత్రం కోసం అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని అన్నారు. స్వాతంత్రం వచ్చాక ఇప్పుడు మన రక్షణ కోసం బార్డర్ వద్ద జవాన్లు ప్రాణాలు అర్పిస్తున్న వారికి ఘనంగా నివాళ్లు అర్పించాల్సిన బాధ్యత మన పైన ఉందని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం పెహల్ గమ్ సంఘటన దారుణమని దీనికి వెంటనే ప్రధాని మోదీ స్పందించి ముష్కరులను అంతమొందించేందుకు చేసిన ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వ కారణమని అన్నారు. స్వాతంత్రం వచ్చాక ఎప్పుడూ తిరంగా ర్యాలీ చేయలేదని, గత 5 సంవత్సరాలు నుండి ప్రధాని పిలుపు తో ఘనంగా ర్యాలీ చేస్తున్నామని అన్నారు. స్వతంత్ర దినోత్సవం రోజు ప్రతి ఇంటి పైన జెండా ఎగరేసి సెల్ఫీలు చేసి పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, మండల అధ్యక్షురాలు వీణ, జిల్లా నాయకులు విజయ్, రంజిత్, శ్రీనివాస్ గౌడ్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి

**శామీర్‌పేట, ఆగస్టు 14(ప్రజాస్వరం) :**

పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు అందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పెనాల్టీ పడకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఏంఎన్ఆర్ జ్యోతి అన్నారు. గురువారం తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని దేవరయంజాల్ లోని సాదా నాగేందర్ రెడ్డి రూ:3,39,812/రూపాయల వాణిజ్య సముదాయాల సంబంధించిన పన్ను చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం ఎన్ ఆర్.జ్యోతి, మేనేజర్ శ్రవణ్ కుమార్, బిల్ కలెక్టర్ ఏ.రాంరెడ్డి పాల్గొన్నారు.

# ముడుచింతలపల్లిలో హర్ ఘర్ తిరంగా యాత్ర




**శామీర్‌పేట, ఆగస్టు 14 (ప్రజాస్వరం) :**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు తపిల్లా నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో హర్ గర్ తిరంగా యాత్ర విద్యార్థులు, మండల నాయకులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తడిసిన నరేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నాగరాచారి, మాజీ మండల అధ్యక్షులు నందాల శ్రీనివాస్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు సుధాకర్ నాయక్, గూగులోతు వెంకటేష్ నాయక్, జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు జాం సుధాకర్, కిసాన్ మోర్చా నాయకులు దయాకర్ ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇలసాగరపు శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు దొంద మహేష్, మండల నాయకులు మల్లెపల్లి నాగరాజ్, వీరేష్‌నాయక్, అరుణ్, బూరుగు నర్సింలు, బూత్ అధ్యక్షులు బాబు, సంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల ఆలయం మూసివేత

**మెదక్, ఆగస్టు 14 (ప్రజా స్వరం) :**



వన దుర్గా ప్రాజెక్టు మంజీరా నదీ పొంగిపొర్లుతున్నడడంతో ఏడుపాయల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం నాగసాన్ పల్లి గ్రామంలోని ఏడుపాయల వన దుర్గా మాత ఆలయం జలదిగ్బంధంలో మారింది. సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని అధికారులు వదలడంతో వన దుర్గామాత ఆలయ సమీపంలో ఆనకట్ట పూర్తిగా నిండి పొంగిపొర్లుతోంది. ప్రాజెక్టు పై నుంచి గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ వన దుర్గామాత ప్రధాన ఆలయం ముందున్న నదీ పాయ ఉధృతంగా ప్రవహిస్తుంది. ముందు జాగ్రత్తగా గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఏర్పాటు చేసి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పిస్తున్నారు. వరద ఉధృతి తగ్గు ముఖం పట్టగానే మూలవిరాట్ అమ్మవారి దర్శనం యథావిధిగా కొనసాగుతుందని ఆలయ ఈవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, ఆగస్టు 14(ప్రజా స్వరం) :**

లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తం గా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం వికారాబాద్ మండలం లో గోధుమ గూడ గ్రామాన్ని పరిశీలించి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త గా ఉండాలని, అత్యవసర మైతే తప్ప బైటకు రాకూడదని, చెరువులు, కాలువ ల దగ్గర కు గ్రామస్తులు చేపలు పట్టడానికి వెళ్ళరాదని, ప్రజలు జాగ్రత్త వహించాలని తెలిపారు. రైల్వే బ్రిడ్జి దగ్గర నీటి ప్రవాహం తగ్గే వరకు వాహనాల రాకపోకలను నిలిపి వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వాతావరణ శాఖ జిల్లా ను రెడ్ అలర్ట్ గా నిర్ణహించినందున ప్రజలు అందరు అత్యంత జాగ్రత్త గా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎం పి డి ఓ వినయ్ కుమార్, ఎం పి ఓ దయానంద్, తదితరులు ఉన్నారు.

# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్

**తాండూరు, ఆగస్టు 14(ప్రజా స్వరం ):**



వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన పలువురు బిజెపి సీనియర్ నాయకులకు బిజెపి జిల్లా కార్యవర్గంలో కీలకమైన పదవులు దక్కాయి. జిల్లా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శుల పదవులకు ఎంపికయ్యారు. తాండూరుకు చెందిన బీజేపీ నేతలు పటేల్ విజయ్ కుమార్, సుదర్శన్ గౌడ్, జుంటుపల్లి వెంకట్, బంటారం లావణ్య, పటేల్ సాయిరెడ్డిలు చాలా ఏళ్లుగా తాండూరు నియోజకవర్గ బిజెపిలో కొనసాగుతున్నారు. దీంతో సీనియర్ నాయకులకు కీలకమైన పదవులు ఇవ్వాలన్న ఆలోచనతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు ఆదేశాల మేరకు వారికి కీలక పదువులను అప్పగించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పటేల్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా సుదర్శన్ గౌడ్, పటేల్ సాయి రెడ్డి (మాజీ ఎంపీటీసీ), జిల్లా కార్యదర్శులుగా జుంటుపల్లి వెంకట్, బంటారం లావణ్య(మాజీ కౌన్సిలర్)ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి వారికి నియామకపత్రాలు అందజేశారు. అనంతరం నియామకమైన నేతలు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని తెలిపారు.

# ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి



**వికారాబాద్, ఆగస్టు 14(ప్రజా స్వరం ):**

జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున నీటి ప్రాజెక్టులు, వాగులు, బ్రిడ్జీల వద్ద ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. జిల్లాలో భారీగా కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి జిల్లాలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాగసముందర్ వద్ద కోట్ పల్లి ప్రాజెక్టును కలెక్టర్ గురువారం సాయంత్రం పరిశీలించారు. జిల్లాలో మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. వరదలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్‌తో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జనసురక్ష సంతృప్త శిబిరం

**శామీర్‌పేట, ఆగస్టు14(ప్రజాస్వరం) :**



ఆలియాబాద్ మున్సిపల్ మజీద్‌పూర్, శామీర్ పేట మునిసిపల్ పరిధిలో గురువారం జనసురక్ష సంతృప్త శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 80 మందికి పైగా పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిపియం, ఏపియం, జిల్లా సమాఖ్య అధికారిని, ఎల్‌డిఎం సి శివ ప్రసాద్, శామీర్‌పేట కెనరా బ్యాంక్ బ్రాంచ్ ఇంచార్జ్ శ్రేయ దాస్ గుప్తా, బ్రాంచ్ ఆఫీసర్, ఎఫ్- 1 విభాగం సీనియర్ మేనేజర్ సహదేవ్ పాల్గొన్నారు.

# 16న తాండూర్‌లో సీపీఐ మహాసభలు

**తాండూరు, ఆగస్టు 14(ప్రజా స్వరం) :**


వికారాబాద్ జిల్లా, కోటపల్లి మండల మహాసభ మల్లేష్ అధ్యక్షతన ఓబులాపూర్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ పాల్గొని ప్రసంగించారు. ముందుగా విజయలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన సిపిఐ వికారాబాద్ జిల్లా మహాసభలు తాండూర్ పట్టణం లోని సమజ్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటల నుండి జరుగుతాయని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేనీ సాంబశివరావు , రాష్ట్ర సెక్రటేరియట్ మెంబర్ పస్య పద్మ పాల్గొంటారని పార్టీ సభ్యులు, అభిమానులు ఈ మహాసభను పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వ పథకాలు కూడా నిజమైన అర్హులకు పేదలకు సరిగ్గా అందడం లేదని, అతిగా నాయకుల జోక్యం సరికాదని తెలిపారు. అధికారులు పక్షపాతం లేకుండా నిజమైన అర్హులను ఎంపిక చేయాలని తెలిపారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని పెద్దపెద్ద ఆఫీసులతో భవంతులు అభివృద్ధి కొలమానం కాదని తెలిపారు. సిపిఐ ఎల్లవేళలా ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటుందని, న్యాయబద్ధమైన డిమాండ్లపై సమస్యలపై పోరాటం చేస్తుందని, స్వార్థం కోసం ఎవరినైనా బెదిరించడం, కేసులు పెట్టడం, కక్ష సాధింపులు చేయడం చేయదని, నిస్వార్థంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం అవసరం లో ఉన్న ప్రతి మనిషి కోసం, కుల మతాలకతీతంగా పనిచేస్తుందని తెలిపారు. నూతన కమిటీ ఎన్నిక. కోటిపల్లి మండల కార్యదర్శిగా మల్లేష్ ను, రైతు సంఘం కార్యదర్శిగా ఆనందును, అధ్యక్షునిగా, యేసయ్యను, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో హనుమంతు, రాములు, శేఖర్, అంజయ్య, రాములు, కృష్ణ, లక్ష్మమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

# దోపిడీ దొంగ అరెస్ట్

**మెదక్, ఆగస్టు 14 (ప్రజా స్వరం) :**

ఈ నెల 13 న ఒక మహిళపై దాడి చేసి తులం చెవి రింగులు దోపిడి చేసిన ఘటన లో నిందితుడిని పోలీసులు 24 గంటల్లో పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పేర్కొన్నారు. గురువారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడు గజ్జల బిక్షపతి మద్యం, జూదం వంటి వ్యసనాలకు బానిస కావడమే కాక విలాసవంతమైన జీవనశైలికి అలవాటు పడి దోపిడీలకు పాల్పడుతున్నాడని అన్నారు. గతంలో పలు నేరాల్లో అరెస్టే మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన 3 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకుని రెండో భార్యతో గుమ్మడిదల లో నివసిస్తున్నాడని అన్నారు. ఈ వ్యక్తి పై ఇప్పటికే 10 దోపిడి ల్లో, ఒక పోక్సో కేసు లో నిందితుడిగా ఉన్నట్లు తెలిపారు. ఇటీవలే గుమ్మడిదల నేరాల్లో అరెస్ట్ అయి ఈ నెల 11 న కంది జైలు నుండి బయటకు వచ్చాడని అన్నారు. ఈ నెల 13 న పాత కేసుల విషయంలో మెదక్ లో ఓ న్యాయవాదిని కలిసి తిరిగి గుమ్మడిదల వస్తున్న క్రమంలో బస్ లో మహిళతో పరిచయం చేసుకుని ఆమె కు మద్యం, చేపలు, డబ్బు ఇస్తానని మోసపూరిత మాటలు చెప్పడం జరిగిందని అన్నారు. నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఆమె కు మద్యం సేవిపజేసి మత్తులో ఉన్న సమయంలో ఆమె పై రాయితో దాడి చేసి చెవి రింగులు లాక్కొని పరారీ అయ్యాడని అన్నారు. బాధిత మహిళ పిర్యాదు మేరకు నర్సాపూర్ పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి 24 గంటల్లో నిందుడిని గుమ్మడిదల సమీపంలో పట్టుకుని బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ జాన్ రెడ్డి, ఎస్ఐ బి. లింగం, కానిస్టేబుల్స్ శ్రీకాంత్ బృందం ను అభినందించి, రివార్డులు అందజేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**పరిగి, ఆగస్టు 14 (ప్రజాస్వరం):**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం మల్లెపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఇదే సందర్భంగా ఆయన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, (ప్రొసీడింగ్ లు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని పేదలందరికీబీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంచురితో పక్కా ఇంటి సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. అయితే అర్హత గల పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కాగా గ్రామస్తులు పరిగి శాసనసభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఏడుపాయల ఆలయం మూసివేత

సంగారెడ్డి, ప్రజాస్వరం

గురువారం నాడు సింగూర్ డ్యాం గేట్ నుండి దిగువకు నీళ్లు విడిచినందున వరద నీటి ప్రభావం ఎక్కువ ఉన్నందున శ్రీ ఏడు పాయల వనదుర్గ భవాని అమ్మవారి దేవస్థానం తాత్కాలికంగా మూసివేయం జరుగుతుంది వరద నీరు తగ్గిన అనంతరం తిరిగి ఆలయం సంప్రోక్షం అమ్మవారి అభిషేకం అనంతరం భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుంది




# మాదక ద్రవ్య నిర్మూలన పై అవగాహనా కార్యక్రమం

కమాన్ పూర్, ప్రజాస్వరం

మాదక ద్రవ్యాల వినియోగం సామాజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తుందని మత్తుపదార్థాలు సమాజంలో వినాశకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ సతీష్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలం లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో లో మాదకద్రవ్య రహిత సమాజం కోసం నశాముక్త్ భారత్ చేపడుతున్న కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ యువత జీవితాన్ని నాశనం చేస్తాయని మత్తుకు బానిసలైతే నేరాలు, ఆకృత్యాలకు దారి తీస్తాయని అన్నారు. బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్తురహిత సమాజం కోసం పాటుపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్స్, గసిగంటి రమేష్ పడాల సతీష్ టి శంకర్ నంబయ్య రజిత కుమారి రజిని వందన భరోసా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అశ్రీత అస్మా, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి దర్శనం 'గదుల' పేరుతో నకిలీ వెబ్ సైట్లు

- భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ పిలుపు

తిరుమల, ప్రజాస్వరం

తిరుమలలో ఇటీవల దేవుడి పేరు మీద నకిలీ వెబ్ సైట్లు సృష్టించి, భక్తులను తప్పుదోవ పట్టించి విరాళాలు, శ్రీవారి దర్శనం, ప్రసాదాల రూపంలో దండుకుంటున్నారు కొంతమంది కేటుగాళ్లు. దర్శనాలు, గదులు, ప్రసాదాల విషయంలో ఏర్పాటు చేసిన నకిలీ వెబ్ సైట్ల మాయలో పడితే ఆలస్యంగా అయినా మోసపోయామని తెలిసిపోతుంది. అచ్చంగా అసలు వెబ్ సైట్లను పోలినట్టే ఈ నకిలీ వెబ్ సైట్లు కూడా ఉండటం విశేషం. దాదాపు 30 కు పైగా నకిలీ వెబ్ సైట్ లను గూగుల్ నుంచి తొలగించారు అధికారులు. తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు తిరుమల పోలీసులు గూగుల్ సెర్చ్ ఇంజన్ లో మొత్తం 32 నకిలీ వెబ్ సైట్లు గుర్తించి.. 28 వెబ్ సైట్లను తొలగించారు. శ్రీవారి భక్తులకు తిరుమల కొండపై కేవలం. https://www.Tirumala.org మాత్రమే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్ సైట్. మరే ఇతర వెబ్ సైట్లు అధికారిక వెబ్ సైట్లు కాదు, దీనిని భక్తులు గుర్తించి జాగ్రత్తలు వహించి మోసపోకుండా ఉండవలెనని టీటీడీ సూచించింది. నకిలీ వెబ్ సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని భక్తులకు పిలుపునిచ్చింది.

**టీటీడీ కీలక సూచనలు:**

భక్తులు ఎవరైనా గూగుల్ లో సెర్చ్ చేసేటపుడు నకిలీ వెబ్ సైట్ లలో ఏదైనా గెస్ట్ హౌస్ పేరుమీద ఉంటే అవి నకిలీవని తెలుసుకోవాలి. ఉదాహరణకు సప్తగిరి గెస్ట్ హౌస్, రాంబగీచ గెస్ట్,హౌస్ నందకం గెస్ట్ హౌస్, పద్మావతి నిలయం లాంటి పేర్లతో ఉండే వెబ్ సైట్లు ఏవి కూడా అధికారిక వెబ్ సైట్లు కాదు. ఇవన్నీ నకిలీ వెబ్ సైట్లు అని భక్తులు గమనించగలరు. అదేవిధంగా ఎవరైనా వాట్సప్ కాల్ ద్వారా మీకు క్యూఆర్ కోడ్ పంపి పేమెంట్ చేయమంటే ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. అలాంటి సందర్భంలో వెంటనే మీకు దగ్గరగా ఉండే పోలీస్ స్టేషన్లో కానీ, లేదా 100 లేదా 112 కానీ, టీటీడీ టోల్ ఫ్రీ నెంబర్ 18004254141 కు కాల్ చేసి మీ అనుమానాలను క్లియర్ చేసుకోవలెను






# భారీ వర్షాలు, సహాయ చర్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్, ప్రజాస్వరం

వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు తో కలసి రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయం నుచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టా లి. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలి. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం ఇచ్చారు. వచ్చే మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రిగారు కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

# పోడు రైతుల అరెస్ట్ పిరికిపంద చర్య

- వరంగల్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ రైతులను ముంచింది
- కేసిఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం

ఆసిఫాబాద్. ప్రజాస్వరం



తమ పోడు భూములకు పట్టాలిచ్చి,అటవీ అధికారుల దౌర్జన్యాల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి దిందా గ్రామం నుండి హైదరాబాద్ కు 400 కిలోమీటర్ల పాదయాత్రగా వెళ్తున్న పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం పిరికిచర్య అని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖండించారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్ కు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటన్నారు. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా పోలీసులచే అరెస్టు చేయడం దారుణమన్నారు.రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్ట్ చేసిందన్నారు.గతంలో కేసిఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని,రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు.నిజంగా రేవంత్ రెడ్డి మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి అయితే రైతులను కలిసి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారన్నారు.రేవంత్ రెడ్డికి మానవత్వం లేదన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ,రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు.

# పాత పెన్షన్ హామీ విస్మరిస్తే పోరాటమే

పెద్దపల్లి, ప్రజాస్వరం




రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉ పాధ్యాయులకు ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆపేది లేదంటూ పిఆర్ టీ యూ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు గండు కృష్ణమూర్తి అన్నారు. 35, 40 ఏళ్ళు సేవచేసి పదవి విరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగి ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ పొందబోతున్నాడని,కాంట్రిబ్యూటరీ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి రాగానే తాత్సారం చేస్తూ ఉద్యోగుల అత్మాభిమానం దెబ్బతీస్తే సహించేది లేదని అయన అన్నారు. పీఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ రూపొందించి న సిపిఎస్ వ్యతిరేక మహాధర్నా గోడ ప్రతి బుధవారం జిల్లా కేంద్రంలోని పాత మండల రిసోర్స్ సెంటర్ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు.సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇందిరపార్క్ వద్ద మహాధర్నాకు పెద్దపల్లి జిల్లా నుండి పెద్దసంఖ్యలో సిపిఎస్ ఉద్యోగులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, రాములు, శ్రీరాముల రాజయ్య, దొమ్మటి రాజేందర్, వేగోలపు సత్యనారాయణ, నీలం నరేందర్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, రాజమౌళి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీధర్ బాబు కి అరుదైన గౌరవం దక్కడం సంతోషకరం

- ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

కమాన్ పూర్, ప్రజాస్వరం

తెలంగాణ రోల్ మాడల్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అహర్నిశలు నిద్రాహారాలు మాని రాష్ట్ర అభివృద్ధికి ఎంతో విచ్చేస్తున్న మన ఐటి శాఖ మత్యులు శ్రీధర్ బాబుకి ఇండియా 100 మోస్ట్ ఇన్ ఫ్లూ యూనియల్ పీపుల్ ఏఐ జాబితాలో చోటు ఎక్కడ ఎంతో గర్వకారణం అని ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు మంథని నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాము కేవలం రెండు సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేస్తూ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు చేస్తారని ఆశిస్తూ. మామా నాయకు న్నీ అభివృద్ధి విషయంలో విమర్శిస్తున్న గులాబీ నాయకులకు చెంపపెట్టు అని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ వివరించారు.

# ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి

- ఆర్జీ-3 జి.యం.

కమాన్ పూర్, ప్రజాస్వరం





ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సింగరేణి సంస్థ రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ3 ఏరియాలోని ఓ.సి1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు గురువారం నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు.సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధి కి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.తిరుపతి రావు, గడ్డం తిరుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ పాపయ్య , సంక్షేమ అధికారి సాయి స్వరూప్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# దొంగ ఓట్లతో గెలవడం కూడా గెలుపేనా?

**అమరావతి ఆగష్టు 14, ప్రజాస్వరం**



పులివెందుల ఎన్నికల్లో నిజమైన ఓటర్ ను అసలు పోలింగ్ బూత్ లోకే పోనివ్వ లేదని వైసిపి మాజీ ఎంపి అవినాష్ రెడ్డి తెలిపారు. పులివెందులలో రిగ్గింగ్ జరిగిందని అన్నారు. పులివెందుల జెడ్ పిటిసి ఉప ఎన్నికలలో వైసిపి ఓటమి చెందిన సందర్భంగా అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అసలు దీన్ని ఎలక్షన్ అంటారా? అని దొంగ ఓట్లతో గెలవడం కూడా గెలుపేనా? అని ప్రశ్నించారు. పోలీసులు, టిడిపి శ్రేణులు ఓటర్ల స్లిప్పులు లాక్కున్నారని విమర్శించారు. టిడిపికి గుణపాఠం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. దొంగ ఓట్లతో కాదని నిజమైన ఓట్లతో గెలుస్తాం అని అవినాష్ రెడ్డి అని టిడిపికి సవాల్ విసిరారు.పులివెందుల జెడ్ పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వైసిపి అభ్యర్థిపై టిడిపి అభ్యర్థి 6052 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. టిడిపి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి 6,735 ఓట్లురాగా వైసిపి అభ్యర్థి హేమంత్‌రెడ్డికి 683 ఓట్లు వచ్చాయి...

# మూసీ నదిపై బ్రిడ్జిల నిర్మాణంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం: కేటీఆర్

**హైదరాబాద్ ఆగస్ట్ 14, ప్రజాస్వరం**



మూసీ నదిపై బ్రిడ్జిల నిర్మాణంలో కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఎండగట్టారు. మూసీ నదిపై వంతెనల నిర్మాణం హైదరాబాద్ వాసుల చిరకాల కల. ఆ కలను నిజం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 545 కోట్లు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించింది అని కేటీఆర్ గుర్తు చేశారు. మూసీ నదిపై వంతెనల నిర్మాణం ద్వారా హైదరాబాద్ వాసుల రాకపోకలను సులభతరం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం జనవరి 2022లో రూ. 545 కోట్లతో 15 వంతెనల నిర్మాణానికి మంజూరు చేసింది. ఈ వంతెనల పొడవు సుమారు 150200 మీటర్లు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. మూసీ నదిపై ఒక్క వంతెన కూడా ఇంకా పూర్తి కాలేదు. నిర్లక్ష్యం, అసమర్థత, చేతగానితనం.. ఇవన్నీ కాంగ్రెస్ పాలనకు నిదర్శనంగా మారాయి. ఇది పనికిమాలిన ప్రభుత్వం, పనికిమాలిన పాలన అని కేటీఆర్ విమర్శించారు.

# మినిమమ్ బ్యాంక్ పరిమితిపై వెనక్కి తగ్గిన ఐసీఐసీఐ బ్యాంక్

- **మెట్రోల్లో రూ.15వేలు, పట్టణాల్లో రూ.7500, గ్రామీణ ప్రాంతాల్లో రూ.2500 కనీస బ్యాలెన్స్‌గా నిర్ణయం**


**న్యూ డిల్లీ ఆగస్టు 14, ప్రజాస్వరం**

ఐసీఐసీఐ బ్యాంక్ మినిమమ్ బ్యాంక్ పరిమితిపై వెనక్కి తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో కొత్తగా తీసిన ఖతాదారులకు సేవింగ్ అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ రూ. 50వేల పరిమితిని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నది. ఆగస్టు నుంచి మెట్రోనగరాల్లో తెరిచిన సేవింగ్ అకౌంట్లపై పరిమితిని ఐదు రెట్లు పెంచింది. ఈ మేరకు ఐసీఐసీఐ బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో విడుదల చేసిన నోటీసుల్లో కస్టమర్ల నుంచి వచ్చిన విలువైన అభిప్రాయాల ఆధారంగా అంచనాలు, ప్రాధాన్యానికి అనుగుణంగా నిబంధనలు సవరించినట్లు తెలిపింది.గతంలో సవరిస్తూ జారీ చేసిన ఉత్తర్వును సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. మెట్రోల్లో రూ.15వేలు, పట్టణాల్లో రూ.7500, గ్రామీణ ప్రాంతాల్లో రూ.2500 కనీస బ్యాలెన్స్‌గా నిర్ణయించినట్లు తెలిపింది. అంతకు ముందు రూ.5వేలు, రూ,2వేలుగా ఉండేది. మునుపటి పరిమితితో పోలిస్తే కనీస బ్యాలెన్స్ పరిమితిని 50శాతం పెంచింది. కొత్త నిబంధనలు సాలరీ అకౌంట్స్, సీనియర్ సిజిటన్ అకౌంట్స్, పెన్షనర్స్, ప్రైమరీ సేవింగ్ డిపాజిట్ అకౌంట్స్‌కు వర్తించవని పేర్కొంది. అయితే, జులై 31కి ముందు తీసిన ఖాతాలపై కొత్త నిబంధనలు ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది. ఇదిలా ఉండగా.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌తో సహా చాలా ప్రభుత్వ రంగ బ్యాంకులు కనీస మొత్తంపై జరిమానాను తొలగించడం, తగ్గించిన విషయం తెలిసిందే. మినిమమ్ బ్యాలెన్స్ అనేది ఖాతాల్లో నిర్వహించాల్సిన కనీస మొత్తం. బ్యాలెన్స్ తక్కువగా ఉంటే బ్యాంకులు ఆరు శాతం.. గరిష్టంగా రూ.500 (ఏది తక్కువైతే అది) జరిమానాగా విధించే అవకాశం ఉంది. ఐసీఐసీఐ బ్యాంక్ నగదు లావాదేవీలకు సంబంధించిన రూల్స్‌ను మార్చింది. కస్టమర్లు నెలకు మూడుసార్లు ఉచితంగా నగదును డిపాజిట్ చేయొచ్చు. మొత్తం రూ.లక్ష వరకు ఉంటుంది. దాని కంటే ఎక్కువ డిపాజిట్లు, లావాదేవీలపై రూ.150 లేదంటే రూ.1000 డిపాజిట్ చేసినందుకు రూ.3.50 (ఏది ఎక్కువైతే అది) వసూలు చేయనున్నది.

# రాహుల్ గాంధీ అంశం సుప్రీం లో రుజువయింది

- **మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ ప్రజాస్వరం**



రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓట్ చోరీ సుప్రీం కోర్టు తీర్పుతో ఈరోజు రుజువైందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 65 లక్షల తొలగించిన ఓట్లను వెబ్సైట్లో పెట్టాలని, వాటిని తొలగించడానికి గల కారణాలను తెలియజేయాలని, నూతన ఓటరు నమోదు చేస్తే ఆధార్ కార్డు తప్పనిసరి చేయాలని, అసలు ఓటరు నమోదు విధానాన్ని ఏ విధంగా చేస్తున్నారో చెప్పాలని నాలుగు ప్రధాన ప్రశ్నలతో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నికల కమిషన్ ను ఆదేశించింది. రాహుల్ గాంధీ లేవనెత్తుతున్న అంశాల్లో యావత్ భారతదేశ ప్రజలు ప్రజాస్వామ్యానికి సంబంధించిన ఏ విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి ఓటు అనే ఆయుధాన్ని అక్రమంగా తొలగించడం, ఓటు వేయకుండా చేయడం ,దొంగ ఓట్లు పెట్టడం జరుగుతుందో దీనిని దేశ ప్రజలు గమనించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆధార్ కార్డుతో ఓటు లింక్ చేసి ఒక ఓటు ఒక మనిషి అనే విధానాన్ని తీసుకురావాలని రాహుల్ గాంధీ చెప్పిన డిమాండ్ ను ఎన్నికల కమిషన్ స్పందించాలని అయన అన్నారు.

# దేశ వ్యాప్తంగా ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'

- **నెక్లెస్ రోడ్ పై తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించిన రాంచందర్ రావు**

**హైదరాబాద్ ఆగస్టు 14, ప్రజాస్వరం**



;79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' జండా కార్యక్రం లో బాగంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్ పై తిరంగా యాత్రను బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీలో జంట నగరాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ కళాశాలల విద్యార్థులు, యువకులు, పౌరులు జాతీయ జెండాలను చేతబూని పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం, తిరంగా యాత్ర భారతదేశంలో ప్రతి పౌరుడి గుండెలో దేశభక్తిని నింపుతోంది. ప్రతి ఇంటి మీద జాతీయ పతాకం ఎగరేయడం ద్వారా దేశ ఐక్యత, గౌరవం, సమగ్రత, దేశభక్తిని నింపేలా గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఇదే నేపథ్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో చేపట్టిన తిరంగా ర్యాలీలో యువత, విద్యార్థులు, మహిళలు అందరూ పెద్ద ఎత్తున భాగస్వామ్యమయ్యారు.నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో భారతదేశం సుపరిపాలనతో ముందుకు సాగుతోంది.భారతదేశం ప్రపంచంలో నాలుగో స్థానంలో ఆర్థిక శక్తిగా ఎదిగింది. రాబోయే రోజుల్లో సూపర్ పవర్‌గా అవతరిస్తుంది.దేశం అభివృద్ధి చెందాలంటే దేశభక్తి, జాతీయవాదం (నేషనలిజం) అవసరం. ఆ నేషనలిజం స్ఫూర్తిగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టడం జరిగింది. తెలంగాణలో 40 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకం ఎగురవేసి దేశభక్తిని చాటడం జరుగుతోంది. రాబోయే తరాలకు ఈ స్ఫూర్తిని అందించాలి. నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు హైదరాబాద్‌తో పాటు దేశ వ్యాప్తంగా ప్రతి వీధిలో, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురుతోంది. తిరంగా యాత్ర జరుగుతోంది.భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి వేలాది మంది పోరాటయోధులు, మహనీయుల త్యాగాలే కారణం. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం.మన దేశాన్ని విడగొట్టి మన దేశ సంపద దోచుకున్న పాకిస్థాన్‌కు, ఆ రోజున మతం ఆధారంగా దేశాన్ని విడగొట్టిన బ్రిటిషర్లకు కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ చేసింది.మరోసారి దేశ విభజనకు ప్రసక్తే ఉండకూడదు. ఆ సంకల్పంతో భారతదేశ ఐక్యతను, సమగ్రతను, సంస్కృతిని కాపాడేలా తిరంగా యాత్ర ద్వారా సంకల్పం తీసుకోవడం జరిగింది.

# దేశ విభజన గాయాల స్మారక దినం

**మేడ్చల్ ఆగష్టు 14, ప్రజాస్వరం**




రాష్ట్ర బాజపా ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లాలో నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లి చౌరస్తా ఆవరణలో.. అఖండ భారత్ సంకల్ప దివస్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ గాలి సంపత్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూఅఖండ భారత్ సంకల్ప దివస్ ఆగస్టు14 సందర్భంగా దేశ విభజన సమయంలో నెలకొన్న భయానక పరిస్థితుల్లో ప్రాణ త్యాగాలు చేసిన వారికి నివాళులు అర్పించాలని నాటి విషాద పరిస్థితుల్లో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని తట్టుకొని నిలబడిన వారి ధైర్య సాహసాలకు శతకోటి వందనాలు అంటూ.. ఈరోజును భారతదేశపు యొక్క ఏకత్వం, సాంస్కృతిక, సమగ్రత, చారిత్రక, వారసత్వంను గుర్తు చేసుకునే సందర్భంగా ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ,ముక్యంగా..చరిత్ర గుండెల్లో మరుపురాని మారణహోమం..మతం నీడలో విడిపోయిన సౌభ్రాతృత్వం..లక్షల మంది ప్రాణాలను హరించిన దుర్దినం..అఖండ భారతం ముక్కలైన చీకటి దినం..భరతమాత హృదయాంతరాల్లో మానని శాశ్వత గాయం..భారత ఉపఖండ విభజన (1947) సమయంలో జరిగిన విపరీతమైన హింస, జాతిపరమైన హింసాచారాలు, సామూహిక వలసలు, మరియు మానవీయ నష్టాలను గుర్తుచేసుకోవడం. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు, కోటి మందికిపైగా తమ గృహాలను విడిచిపెట్టి వలస వెళ్లాల్సి వచ్చిందన్నారు .2021లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ దినోత్సవాన్ని ప్రకటించారు, దీని ముఖ్య ఉద్దేశం:దేశ విభజన వల్ల ఎదురైన బాధలను జ్ఞాపకం చేసుకోవడం, సమాజంలో శాంతి, ఏకతా, సామరస్యానికి ప్రాధాన్యత ఇవ్వడం, కొత్త తరాలకి చరిత్రని తెలియజేయడంవిభజన వల్ల జరిగిన దుర్ఘటనల్ని మరిచిపోకుండా ఉండటం.. పాఠశాలలు, కళాశాలలు, మ్యూజియమ్‌లు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు విభజనపై ఆధారపడి చిత్ర ప్రదర్శనలు, డాక్యుమెంటరీలు బాధితుల జ్ఞాపకార్థం ప్రార్థనలు, చరిత్రపై అవగాహన పెంచే కార్యక్రమాలు చెయ్యాల్సిన అవసరం ఉంది,విభజన సమయంలో అసువులు బాసిన స్వాతంత్రోద్యమ వీరులందరికీమా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొమ్మిడి శోభా దామోదర్ రెడ్డి నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ,జిల్లా నాయకులు హైమా రెడ్డి , బోడ శ్రీనివాసరావు , మాజీ కౌన్సిలర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్చురాలు బుద్దవరం లక్ష్మి వేణుగోపాల్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, గోంగళ్ళ మహేష్, బిజ్జా శ్రీనివాస్ గౌడ్, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండ బోయిన నాగరాజు యాదవ్, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షుడు తోట నరేష్ పటేల్, ఘట్కేసర్ మండల అధ్యక్షులు బసవరాజ్ గౌడ్, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్, పిర్జాదిగూడ మున్సిపల్ అధ్యక్షులు రాంపల్లి యాదగిరి గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జెల్లీ శైలజ , ఫిర్జాది గూడా మాజీ అధ్యక్షులు అనిల్ , ఘట్కేసర్ మాజీ అధ్యక్షులు ప్రవీణ్ రావు ,, విజయవయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగం అర్జున్, మహేందర్ , వెంకట చారి , మరియు జిల్లా మున్సిపాలిటీ పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నల్ల బ్యాడ్జిలతో మౌన ప్రదర్శన నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది.



# 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుపై 25 న ఆర్ కృష్ణయ్యల దీక్ష

**హైదరాబాద్, ప్రజాస్వరం**

42శాతం బిసి రిజర్వేషన్ లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయలని డిమాండ్ చేస్తూ ఎంపి ఆర్ కృష్ణయ్య ఈ నెల 25 న ఇందిరా పార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తరవాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెళ్ళాలి. పార్టీ పరంగా రిజర్వేషన్లు మాకొద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలి. ఆర్డినెన్స్ మీద గవర్నర్ సంతకం చేయడం లేదన్ని వస్తున్న సమాచారం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించాలని కోరుతున్నానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే హక్కును రాజ్యంగం కల్పించింది. అసెంబ్లీ లో చట్టం చేసి రిజర్వేషన్లు అమలు చేస్తే.... కోర్టులో నెగ్గే అవకాశాలు ఉన్నాయి. బిసిల రిజర్వేషన్లు అమలు చేయడంలో మంత్రులకు చిత్తశుద్ధి లేదు. వర్షాకాల సమావేశాలలో రెండవసారి అసెంబ్లీ తీర్మానం చేసి ఆర్డినెన్స్ ను గోవర్నర్ కు పంపాలి. గవర్నర్ కచ్చితంగా ఒప్పుకుంటారు. సామాజిక న్యాయం వైపు దేశం చూస్తున్నదని అన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

- **రాష్ట్రంలోనే అత్యధికంగా పట్టణానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు**
- **ప్రజల సహకారంతోనే అభివృద్ధి**
- **ప్రతి ఒక్కరూ మతసామరస్యాన్ని కాపాడాలి**

**జగిత్యాల, ప్రజాస్వరం**




రాష్ట్రంలోనే జగిత్యాల పట్టణానికి అత్యధికంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో నిర్మించడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం జగిత్యాల పట్టణంలో 41, 42, 43 ,46 వార్డులలో 1 కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులకు గురువారం నాడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని వెల్లడించారు.150 కోట్లతో జగిత్యాల పట్టణంలో అభివృధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధితో పాటు పచ్చదనం పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజల సహకారంతోనే పట్టణం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం 20 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందని, అధికారులు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఆటంకం కలిగించవద్దని, అని ప్రతిపక్షాలను కోరారు. 40 ఇండ్లు కట్టని నాయకులు ఇతర నియోజకవర్గం నుండి ఇక్కడికి వచ్చి 4500 ఇండ్ల మౌలిక వసతులు పై మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు తమ ఇంటి చెత్తను మున్సిపల్ సిబ్బందికి ఇచ్చేముందు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు.తన ఇంటి నుండే తడి పొడి చెత్త సేకరణ ప్రారంభం కావాలని, చెత్త సేకరణ వేరు చేయకుంటే చెత్త తీసుకోవద్దు అని మున్సిపల్ కార్మికులను కోరారు. ఏదో ఒక సందర్భంలో మార్పు రావాలన్నారు. డంపింగ్ యార్డు లో ప్రహారీ కి 2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, ఇప్పటి వరకే 5 కోట్ల నిధులు చెత్త శుద్ధికి మంజూరు చేయటం జరిగిందన్నారు. పచ్చదనం పరిశుభ్రత విషయంలో జగిత్యాల ఆదర్శంగా ఉండేలా చేయాల్సిన బాధ్యత అందరిదని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పట్టణం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.పట్టణ అభివృద్ధికి ప్రజలకు సేవలకుగాను ప్రతి వార్డుకు వార్డు అధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. వచ్చే ఎన్నికల కోసం కాదు వచ్చే తరం కోసం పని చేయాలన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. 203 కోట్లతో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందని వివరించారు. ప్రజలందరూ మత సామరస్యాన్ని కాపాడాలని,ప్రతి ఒక్కరూ వారి మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలని,హింస అనేది అభివృద్ధికి ఆటంకం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మన్సూర్, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఖాజిం అలీ, కో ఆప్షన్ హసిబొద్దిన్,మాజీ కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్, ఫిర్దోస్ తరుణం, బాలే శంకర్, తోట మల్లికార్జున్, కూతురు పద్మ శేఖర్, కూతురు రాజేశ్, బోడ్ల జగదీశ్,డిష్ జగన్ పంబాల రాము, అహమ్మద్, అంగడి సాయి, ఏ ఓ శ్రీనివాస్ డి ఈ ఆనంద్,వరుణ్, ఏ ఈ శరన్ అనిల్, పెద్దింటి రాజు, దుమాల రాజ్ కుమార్,ఫిరోజ్,జావేద్, జమీల్, లింగారెడ్డి, గంగాధర్, వార్డు ఇంచార్జ్ అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.